క్లుప్తంగా

రుణమాఫీ అమలు చేయాలి



సిరికొండ: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భిక్షపతి డిమాండ్ చేశారు. మండలంలోని తాళ్లరామడుగు గ్రామంలో ఆదివారం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయరంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఊశన్న, దత్తాద్రి, నారాయణ, సంతోష్, దుర్గన్న, భాస్కర్, శంకర్, సురేష్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం



నిజామాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఈసందర్భంగా ఆదివారం దరఖాస్తుల ఆన్‌లైన్‌ల ప్రక్రియనను ఆదివారం ప్రారంభించారు. నాయబ్ తహసీల్దార్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. మండలంలో ప్రజాపాలన కార్యక్రమంలో 8684 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మల్లేష్, తహసీల్దార్ అనిరుద్‌ల పర్యవేక్షణలో దరఖాస్తుల ఆన్‌లైన్‌ల ప్రక్రియ చేపట్టారన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో ఆదివారం యశోబుద్ధ క్యాలెండర్‌ను బహుజనవాది విజయ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బహుజనవాదులు గొట్టి రాజ్‌కుమార్, చిన్నారెడ్డి, విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఖలీల్‌వాడి: నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం వివిధ కమిటీలకు నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగర టీడీపీ కన్వీనర్‌గా అంబిక సత్యనారాయణ ఎన్నికయ్యారు. కో–కన్వీనర్‌గా కోయేడీ నర్సింహులు, బండారి కల్లెడ గంగాధర్ ఎన్నికయ్యారు. బీసీ సెల్ కన్వీనర్‌గా లవంగ రాజు, ఎస్సీ సెల్ కన్వీనర్‌గా అశోక్ అర్యపల్లి, కోకన్వీనర్‌గా శ్రావణ్, బిజినెస్ సెల్ కన్వీనర్‌గా నావతే నర్సయ్య, టీఎన్‌టీయూసీ కన్వీనర్‌గా గంగసాగర్, తెలుగు యువత కన్వీనర్‌గా రమేష్‌గౌడ్, కో కన్వీనర్‌గా చెరుకు గంగాధర్, తెలుగు రైతు కన్వీనర్‌గా సల్ల సత్యనారాయణ, కోకన్వీనర్ గంగోనే రాజేశ్వర్, తెలుగు మహిళ కన్వీనర్‌గా లక్ష్మి యాదవ్, మైనార్టీ సెల్ కన్వీనర్‌గా సలీం భాయ్, కో కన్వీనర్‌గా సర్వారాజ్, విద్యార్థి విభాగం కన్వీనర్‌గా వెంకటేష్, చేనేత విభాగం కన్వీనర్‌గా రవి కుమార్ పాటిల్, సాంస్కృతిక విభాగం కన్వీనర్‌గా కటికే గణేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు రెంజర్ల సురేష్, ఎండీ రఫీక్ ఖాన్, రాజేశ్వర్‌గుప్తా, హరీష్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

సంక్రాంతికి ముగ్గుల పోటీలు



ఖలీల్‌వాడి: ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతికి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా కార్యదర్శి సుజాత తెలిపారు. నగరంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం ఐద్వా జిల్లాస్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు మంజుల, లావణ్య, కల్పన, అనీషా, రజియా,శ్రీదేవి,యశోద తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముల ఆశయ సాధనకు కృషి చేయాలి

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- జలాల్పూర్‌లో పూలే, కాన్షీరాం విగ్రహాల ఆవిష్కరణ

నిజామాబాద్ రూరల్: మహాత్ముల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. రూరల్ మండలంలోని జలాల్పూర్ గ్రామంలో ఆదివారం మహాత్మ జ్యోతిరావు పూలే, మాన్యశ్రీ కాన్షీరాం విగ్రహాలను ఎమ్మెల్యే ఆవిష్కరించి, నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో మహాత్ముల విగ్రహాలు ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. రూరల్ ప్రాంతం నుంచి గత 50 సంవత్సరాలుగా ఎవరు ఎమ్మెల్యే కాలేదని, ప్రస్తుతం తన సొంత గ్రామమైన జలాల్పూర్ నుంచి ఎమ్మెల్యే కావడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో కొన్ని విగ్రహాలు 11సంవత్సరాలుగా ఆవిష్కరణకు నోచుకోవటంలేదని, ప్రస్తుతం వాటిని ఆవిష్కరించుకుందామని పేర్కొన్నారు. రూరల్ మండలానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు మల్లారం గ్రామానికి చెందిన ఇటుకల నవీన్ (నాని)ని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించి, నియామక పత్రం అందజేశారు.



జలాల్పూర్ గ్రామంలో జ్యోతిరావు పూలే, కాన్షీరాం విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

బాధిత కుటుంబానికి పరామర్శ

గుండారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవుడుగారి సుదర్శన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆదివారం ఆయన ఇంటికి ఎమ్మెల్యే వెళ్లి పరామర్శించారు. అనంతరం మజీద్ కమిటీ సభ్యులు, సర్పంచ్ లక్ష్మణరావు, ఉపసర్పంచ్ శంకర్‌రెడ్డి, వీడీసీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. సర్పంచ్ స్వప్న, నాయకులు జేబీ రాజు, సూర్య ప్రకాష్, లక్ష్మణ్, గంగాధరి మాస్టర్ జీ, ఎంఏ మాలిక్, రాములు, శేఖర్ గౌడ్, ముప్పగంగారెడ్డి, ఎల్లయ్య, రాములు, సురేష్ గౌడ్, ఉమ్మెడ రాజు, మల్కాపూర్ శీను, పోశెట్టి, నరేష్, పరుశురాం, సైదులు, గణేష్, కోర్వ రాజేందర్ పాల్గొన్నారు.



జలాల్పూర్ గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చా

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: పేదలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చందానగర్‌లో ఆదివారం శ్రీ తెలంగాణ వాసవి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయనకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. వాసవి మాత బిడ్డగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నానని తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని గుర్తుచేశారు. తనను భారీ మెజార్టీతో గెలిపించిన అర్బన్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. వాసవి ఐక్యవేదిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

సేవాభావాన్ని అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ బాబూరావు



అవార్డులు అందుకుంటున్న లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇందూర్ ప్రతినిధులు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని, ఇతరులకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరొకటి లేదని లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబూరావు అన్నారు. మండలంలోని బర్ధిపూర్ శివారులోగల అమృతా గార్డెన్స్‌లో ఆదివారం 'లయన్స్ వైటల్ క్రియేటివిటి రీజియన్ మీట్' నిర్వహించారు. ఈసందర్భంగా నిజామాబాద్, నిర్మల్ జిల్లాల క్లబ్‌లు చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా రీజియన్ చైర్మన్ శంకర్ పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమానికి బాబూరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సేవాభావాన్ని అలవర్చాలని సూచించారు. క్లబ్ ప్రతినిధులు ద్వారకాదాస్ అగర్వాల్, లక్ష్మి, నగేష్ పంపటి, అమర్నాథ్ రావ్, బీవీ బన్సల్, పెంటయ్య, గంప రమేష్, బసవేశ్వరరావు, వీరేశం, గందాని శ్రీనివాస్, జనార్దన్‌రెడ్డి, జీఆర్ సూర్యరాజ్, శ్రీనివాస్‌రావు, కొడాలి కిషోర్, నర్సింహరాజు, రవీందర్, ధర్మరాజు, లక్ష్మినారాయణ, యాదగిరి, కరిపె రవీందర్, చింతల గంగాదాస్, అవన్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌నాగారం: మంత్లీ రిపోర్టింగ్, ఉమెన్ హైజీన్ అవగాహన, ఇంటిమేట్ వాష్ పంపిణీ, ఉచిత ఆరోగ్య పరీక్షలు, హంగర్ రిలీఫ్, డయాబెటిక్ క్యాంప్, క్యాన్సర్ అవగాహన, హరితహారం, కార్యక్రమం తదితర విభాగాల్లో ఇందూరు క్లబ్‌కు అవార్డులు దక్కాయి. ఎక్సలెంట్ బ్యానర్ ప్రెజెంటేషన్, ఎక్సలెంట్ స్క్రాప్ బుక్ అవార్డులు వచ్చాయి. వ్యక్తిగత విభాగంలో ఎక్సలెంట్ అధ్యక్షుడుగా విజయానంద్, ఎక్సలెంట్ కార్యదర్శిగా చింతల గంగాదాస్, ఎక్సలెంట్ కోశాధికారిగా మచ్చ రవీందర్, ఉత్తమ లయన్‌గా అబ్బాయి లింబాద్రి, ఉత్తమ జోన్ ఆఫీసర్‌గా రమేష్ బాబు, ఉత్తమ కేబినెట్ ఆఫీసర్లుగా యాదగిరి, లక్ష్మి నారాయణ, కరిపె రవీందర్, గురుప్రసాద్, తాటికొండ సత్యనారాయణ అవార్డులు అందుకున్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ



పడగల్‌లో అక్షింతలు పంపిణీ చేస్తున్న హిందూ సంఘాల సభ్యులు



కులాస్పూర్ తండాలో..

మోపాల్: మండలంలోని కులాస్పూర్ తండాలో ఆదివారం ఇంటింటికీ అయోధ్య శ్రీరాముడి అక్షింతలను హిందూ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలునాయక్,నాయకులు పాల్గొన్నారు

వేల్పూర్/వర్ని: వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో ఆదివారం ఇంటింటికి అయోధ్య శ్రీరాముడి అక్షింతలను హిందూ సంఘాల సభ్యులు పంపిణీ చేశారు. అలాగే వర్ని మండలంలోని జలాల్పూర్ గ్రామంలోనూ అయోధ్య అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు.



కళ్యాపూర్‌లో అక్షింతల శోభాయాత్ర

రెంజల్: మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో ఆదివారం అయోధ్య అక్షింతలతో శోభాయాత్రను నిర్వహించారు. మహిళలు మంగళహారతులు, పెద్దలు భజనలు, యువతీ, యువకులు శ్రీరామ నామస్మరణ చేస్తు పురవీదుల్లో అక్షింతలతో ఊరేగింపు నిర్వహించారు.వీడీసీ ప్రతినిధులు నాగరాజు, ఒడ్డెక్క మోహన్, గంగాదాస్, నందు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

శబరిమలకు తరలిన స్వాములు



సిరికొండ: మండల కేంద్రం నుంచి పలువురు అయ్యప్పస్వాములు ఆదివారం కేరళలోని శబరిమలకు బయలుదేరి వెళ్లారు.స్వాములు గణేష్, దయానంద్, నర్సయ్య, రమేష్, వేణు, సతీష్ ఉన్నారు.

మెహర్‌బాబా సహవాస్



నిజామాబాద్ సిటీ: నగరంలోని కిషన్‌గంజ్ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆదివారం అవతార్ మెహర్ బాబా ముఖ్యప్రేమిక సహవాస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మెహర్ బాబా ప్రేమికుడు రామకృష్ణయ్య బాబా ముఖ్య సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చినట్లు కేంద్రం నిర్వాహకులు కాశీనాథ్ పవర్తి తెలిపారు.

ఘనంగా కండెరాయుడు మల్లన్న జాతర



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం కేంద్రంలో ఆదివారం వీడీసీ ఆధ్వర్యంలో కండె రాయుడు మల్లన్న జాతరను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు ఆలయంలో మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వీడీసీ ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ రథంతో ప్రదక్షిణలు నిర్వహించారు. సర్పంచ్ కళ్లెం మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ దుమ్మాజి శ్రీనివాస్, వీడీసీ సభ్యులు మోహన్ రెడ్డి, నాయకులు ముక్కెర విజయ్, ఆలూర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

తాణాకలాన్‌లో..



ఎడపల్లి(బోధన్): మండలంలోని తాణాకలాన్‌లో గొల్లకురుమలు మల్లన్న పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి భక్తులు నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

ఖండోబా ఆలయ వార్షికోత్సవం

బోధన్‌రూరల్(బోధన్): మండలంలోని కల్దుర్కి గ్రామంలో కండోభ ఆలయం వార్షికోత్సవం ఆదివారం కుర్మె సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుర్మె కులస్తులు, గ్రామస్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కండోభ స్వామి విగ్రహానికి మంగళహరతులతో ఊరేగింపు నిర్వహించారు. కీర్తనలు, భక్తిపాటలతో భజనలు నిర్వహించారు.

ధ్యానంతో జ్ఞానం పొందాలి

ఆర్మూర్: పిరమిడ్ ధ్యాన మందిరాలు గొప్ప శక్తి క్షేత్రాలని, సిద్ధుల గుట్టపై ఉన్న పిరమిడ్ ధ్యాన క్షేత్రంలో ధ్యానం చేసి జ్ఞానం పొందాలని జ్ఞానదాత హరాచారి నారాయణ స్వామి అన్నారు. ధ్యాన క్షేత్రంలో ఆదివారం ఆయన ధ్యాన, ఆత్మ జ్ఞాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాకాహారం భుజించాలని, ధ్యానం చేస్తూ ఆనందం పొందాలని సూచించారు. ధ్యాన కేంద్రం జిల్లా అధ్యక్షుడు సాయి కృష్ణారెడ్డి, నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ చైర్మన్ తిరుమల గంగారాంరెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నల్ల గంగారెడ్డి, సభ్యులు కూనింటి శేఖర్ రెడ్డి, అమరవాజి శ్రీనివాస్, పెంబర్తి నారాయణ, రాజారామ్, సంతోష్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రుద్రూర్‌లో వైద్య శిబిరం

రుద్రూర్: మండల కేంద్రంలోని విఠలేశ్వరస్వామి ఆలయ ఆవరణలో సోమవారం ఉచిత చిల్డ్రన్స్ హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు చిదుర వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం వరకు శిబిరం కొనసాగుతుందని, స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆలయంలో అన్నప్రసాద వితరణ ఉంటుందని వెల్లడించారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నిజామాబాద్ సిటీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్రాహ్మణులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, హైదరాబాద్ బ్రాహ్మణ సంక్షేమ వేదిక రూపొందించిన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సంఘం రాష్ట్ర ప్రతినిధి బాల శ్రీనివాస్ అన్నారు. నగరంలోని గీత భవనంలో ఆదివారం అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి ఆధ్వర్యంలో విద్యా, వైద్య ఆరోగ్య సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. సమాజంలో ఉన్నతులు కావటం వల్ల ప్రభుత్వ పథకాలు అరకొరగానే అర్హత ఉన్నవారికే అందుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సహాయంతో పాటు ఆరోగ్య సేవలు అందరికి అందేలా కార్పొరేట్ ఆస్పత్రులలో రాయితీలతో వైద్య సేవలు అందించాలన్నారు. నిజామాబాద్ నగరంలో ఏడు ఆస్పత్రులలో వైద్య సేవలు అందించడానికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన వివరించారు. అనంతరం ఓ వ్యక్తికి చికిత్స నిమిత్తం రూ.5వేల చెక్కును అందజేశారు. సంఘ ప్రతినిధులు జనగామ చంద్రశేఖర శర్మ, యుగంధర్, నూత్‌పల్లి శ్రీనివాస్, రొట్టె సురేష్, రాజ్‌కుమార్ సుబేదర్, మల్లికార్జునశర్మ, సుకేత్‌శర్మ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వినియోగించుకోవాలి



దూదిగాంలో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

- నిజామబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్
- పలు గ్రామాల్లో కొనసాగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

బాల్కొండ: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని నిజామబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. మెండోరా మండలం దూదిగాం గ్రామంలో ఆదివారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో పేదరికం దూరం చేయుటకు ప్రజల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కేంద్రప్ర భుత్వ పథకాలను రాష్ట్రంలో అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. మరొకసారి ప్రజలు ప్రధానిగా మోదీని దీవించాలన్నారు. అనంతరం వికసిత్ భారత్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ సంతోష్, వైద్యాధికారి డాక్టర్‌రాకేశ్, నాయకులు నడ్పి సాయన్న తదితరులు పాల్గొన్నారు.

నవీపేట మండలంలో..

నవీపేట: మండలంలోని తుంగిని, నిజాంపూర్ గ్రామాలలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర గ్రామసభలను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అధికారులు గ్రామస్థులకు వివరించారు. ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎంపీవో రామకృష్ణ, ఐకేపీ ఏపీఓ భూమేశ్వర్‌గౌడ్, తుంగిని సర్పంచ్ విజయ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

రుద్రూర్ మండలంలో



కొత్తపల్లిలో మాట్లాడుతున్న అధికారి గోవర్ధన్

రుద్రూర్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోటగిరి ఉమ్మడి మండల ఆరోగ్యశాఖ విస్తరణ అధికారి గోవర్ధన్ కోరారు. వికాసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కోటగిరి మండలం సుద్దులం, కొత్తపల్లి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి అధికారులు వివరించారు. అధికారులు మారుతి, శివకుమార్, మణి, హుస్సేన్, కవిత, స్వప్న, హరి, సర్పంచులు సాయిలు, గడ్డం భారతి , ఉప సర్పంచ్ కమల, సిబ్బంది లలిత, పావని పాల్గొన్నారు.

ఆర్మూర్ మండలంలో..

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామంలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించారు. కార్యక్రమ క్యాలెండర్లను ఆవిష్కరించారు. సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్, ఎంపీటీసీ రాజ్‌కుమార్, ఉప సర్పంచ్ గంగాధర్, సూపరింటెండెంట్ లక్ష్మీ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	45	60
బెండకాయ	70	100	పచ్చిమిర్చి	50	75
జీరకాయ	60	90	దోసకాయ	25	50
దొండకాయ	45	60	ఆలుగడ్డ	18	30
బీర్నిసకాయ	30	70	గోబిగడ్డ	25	50
కాకరకాయ	60	80	గోబిపువ్వు	40	60
వంకాయ	60	90	బీట్‌రూట్	30	60
పాలకూర	25	50	కరివేపాకు	60	80
మెంతికూర	30	50	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	180
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	210	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,900	వెండి (కిలో)	76,200
22 క్యారెట్స్	58,922		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	డెవిల్(తెలుగు) 10.45, 4.35 హాయ్ నాన్న(తెలుగు) 1.35 సలార్(తెలుగు) 7.20, 10.40
స్క్రీన్-3	సలార్(తెలుగు) 1.25, 4.35 డెవిల్(తెలుగు) 7.45, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సలార్(తెలుగు)11.00,2.35,6.10, 9.45
స్క్రీన్-2	సలార్(హిందీ) 11.05, 6.40, 10.15 యానిమల్(హిందీ) 2.40
స్క్రీన్-3	డంకీ(హిందీ) 12.40, 7.15 హాయ్ నాన్న(తెలుగు) 4.00, 10.35
స్క్రీన్-4	డెవిల్(తెలుగు) 12.50, 10.10
దేవి	డెవిల్(తెలుగు)
నటరాజ్	సలార్(హిందీ)
లలితామహల్	హాయ్ నాన్న(తెలుగు)
విజయ్	సలార్(తెలుగు)

సమస్యల పరిష్కారానికి కృషి



భీమ్‌గల్: ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ అన్నారు. మండలంలోని ముచ్కూర్‌లో ఆదివారం ఆయన పర్యటించి, గ్రామస్తులతో మాట్లాడారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్నవారికి సంక్షేమ పథకాల గురించి వివరించారు. మహిళల సమస్యలు తెలుసుకొని, పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, సంతోష్‌రెడ్డి, లింబాద్రి, రామ్‌రెడ్డి, కృష్ణగౌడ్, దువ్వాల నరేందర్, రఘు, సచిన్, సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.